క్లుప్తంగా

గౌడ సంఘీయులంతా ఐక్యంగా ఉండాలి



గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న శేషుబాబు

జంగారెడ్డిగూడెం: గౌడ సంఘీయులంతా రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషబాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆలపాటి గంగాభవాని కల్యాణ మండపంలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల గౌడ ఆత్మీయ సమ్మేళనం గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అయినాల వెంకట రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శేషబాబు మాట్లాడుతూ ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం తెచ్చుకునే విధంగా పోరాటం చేయాలన్నారు. ఐఆర్‌ఎస్ అధికారి రవిశంకర నారాయణ మాట్లాడుతూ గౌడ యువతకు ఉచిత కెరీర్ కౌన్సెలింగ్, కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చనుమోలు అశోక్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘీయులంతా ఐక్యంగా ఉండాలన్నారు. చెట్లపై నుంచి పడి ప్రమాదాల్లో మరణిస్తున్నారని కొబ్బరి, పామాయిల్ దింపు కార్మికులకు రూ.10 లక్షలు బీమా వర్తింపజేయాలని, కల్లుగీత కార్మిక సంఘాలకు ఐదెకరాల భూమి కేటాయించాలని, మద్యం షాపుల్లో 50 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలని, యువతకు బీసీ స్టడీ సర్కిల్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కల్లు లభించని కాలాల్లో కార్మికులకు ఆర్థిక సాయం చేయాలని, గౌడ కులస్తులకు రాజకీయ అవకాశాలు, ఆయా స్థాయిల్లో సముచిత స్థానం కల్పించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా మేకా శేషుబాబు, శశికళ దంపతులను దుశ్శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. మిడతా పెంటయ్య గౌడ్, పీపీఎస్ చంద్రరావు, తల్లాడి నేతాజీ శ్రీనివాస్, చింత అనిల్‌గౌడ్, ఈడా సూర్యచంద్ర శ్రీనివాస్, మట్టా సత్తిపండు, తల్లాడి సంజయ్, మేకా శశికళ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ముఖ్యనేతల సమావేశం



బయ్యన్నగూడెంలో పార్టీ నాయకులతో ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం: వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతల సమావేశం సోమవారం పొంగుటూరులో నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. బయ్యన్నగూడెంలోని వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి మాటూరు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, కంభంపాటి బుజ్జిబాబు, బాలవెంకటరామయ్య, జొన్నకూటి పట్టియ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలి



మాట్లాడుతున్న మేకా శేషుబాబు

జంగారెడ్డిగూడెం: అల్లరి మూకలను కట్టడి చేసి శాంతియుతంగా ఎన్నికలు సాగేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని టీటీడీ పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు కోరారు. జంగారెడ్డిగూడెంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీఎం జగన్‌పై రాళ్లతోటి దాడి చేయడం దురదృష్టకరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో న్యాయం, ధర్మం అనే పదాలకు వైఎస్సార్ సీపీ హయాంలో అర్థం లభించిందన్నారు. మాటిస్తే పాటించుకోవడం, పోషించుకోవడం జగన్‌మోహన్‌రెడ్డికి తెలిసిన విద్యని, ప్రజలను మాయ చేయడం, మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్యని వివరించారు. సీఎం జగన్ మానిఫెస్టోలో ఇచ్చిన విషయాలను అమలు చేసి రాష్ట్రప్రజల వద్దకు ఓటు అడగడానికి వెళితే ప్రజలు ఉప్పొంగిన ఉత్సాహంతో వస్తున్నారని చెప్పారు. జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇటువంటి చర్యలు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో చనుమోలు అశోక్‌గౌడ్, పీపీఎస్ చంద్రరావులు పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టి.నరసాపురం: విద్యుత్ సబ్‌స్టేషన్‌ల మరమ్మతులు, నిర్వహణ నిమిత్తం రాజుపోతేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. 15, 16 తేదీల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకే సీఎం జగన్‌పై దాడి

ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు



ఏఆర్‌కే హనుమంతరావు



కామవరపుకోట : కళ్లచెరువులో మాట్లాడుతున్న కంభం విజయరాజు



టి.నరసాపురం : నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బుట్టాయగూడెం: బస్సు యాత్రకు వస్తోన్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ముఖ్యమంత్రి జగనన్నపై రాయితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఎమ్మెల్యే బాలరాజు ఆరోపించారు. బుట్టాయగూడెం మండలం ముప్పినవారిగూడెంలో ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. సీఎం జగన్‌పై దాడికి పాల్పడిన వారు చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన మనుషులే అని అన్నారు. ఇది ముమ్మాటికీ చంద్రబాబు కుట్రే అని, ప్రజాస్వామ్యంపై దాడిగా అని బాలరాజు అభివర్ణించారు. జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు

కామవరపుకోట: ఓటమి భయంతోనే టీడీపీ, దాని మిత్రపక్ష బీజేపీ, జనసేన నాయకులు దాడులు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు ఆరోపించారు. ఆదివారం కామవరపుకోట మండలం కళ్లచెరువు గ్రామంలో చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ నివాస గృహంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అధ్యక్షతన లింగపాలెం, కామవరపుకోట మండలాల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. జగన్‌పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించారు. జెడ్పీటీసీ కడిమి రమేష్, పార్టీ మండల కన్వీనర్లు మిడత రమేష్‌బాబు, కొఠారి మోహన్, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయ్యాల నవీన్ బాబు, రంగాపురం సొసైటీ చైర్మన్ రెడ్డి నాగ శ్రీను, సర్పంచ్‌లు తాడేపల్లి శాంతారావు, గుండుగోలు సుబ్బారావు, ఉపసర్పంచ్‌లు మేడూరి రంగబాబు, కేసరి శ్రీహరి రెడ్డి, ఎంపీటీసీలు బొల్లు వెంకట సత్యనారాయణ, కనుమూరు అంజిరెడ్డి, గంగుల కడియాలు, పోలిమెట్ల ప్రశాంత్, ఎస్‌కే కరిముల్లా, నాయకులు అప్పారావు, రాయంకుల సత్యనారాయణ, కొవ్వూరి భాగ్యరాజ్, కొత్తపల్లి శ్రీనివాసరావు, అన్నపనేని రాజశేఖర్, మేడంకి జయరావు, సాయిల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై దాడి హేయం

కొయ్యలగూడెం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి అత్యంత హేయమైనదని వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఆర్‌కే హనుమంతరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దుర్ఘటనను రాజకీయ పార్టీలు ఖండించాలే గాని రాజకీయం చేయకూడదని సూచించారు.

దాడికి ఖండన

టి.నరసాపురం: సీఎం జగన్ బస్సుయాత్రలకు వస్తోన్న ప్రజాదరణ తట్టుకోలేకే దాడులు చేయిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శ్రీనురాజు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, మండల నాయకులు ఆరోపించారు. టి.నరసాపురంలో దేవరపల్లి ముత్తయ్య ఇంటి వద్ద ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన చేశారు. కార్యక్రమంలో దేవరపల్లి ముత్తయ్య, రాష్ట్రపామాయిల్ ఓఈఆర్ కమిటీ సభ్యులు తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం చైర్మన్‌లు పిన్నమనేని చక్రవర్తి, దాసరి రాంబాబు, వైస్ ఎంపీపీ బుర్ల దివ్యభారతి, సర్పంచ్ సునంద, మొరవనేని అనిల్, ఎంపీటీసీలు నార్లపాటి వెంకట్రావు, అర్జా బాలయ్య, రాంబాబు, దాకారపు సూరిబాబు, గాది రాజేంద్రప్రసాద్‌రెడ్డి, మందలపు మూర్తి, బొడ్డు శ్రీను, బోళ్ల రంగారావు, కటకం మల్లికార్జునరావు, నల్లూరి శ్రీనివాస్, తేజ తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో..

బుట్టాయగూడెం: సీఎం జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్ సీపీ జీలుగుమిల్లి మండల కన్వీనర్ చందా ప్రసాద్ అన్నారు. జీలుగుమిల్లిలో ఆయన మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా వైఎస్సార్ సీపీ 175 స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు బూరుగు ప్రేమ్‌కుమార్, కక్కిరాల చక్రి, చిట్టిబొమ్మ శ్రీను, ఉప్పల రాంపండు, కొప్పుల సత్యనారాయణ, తగరం రాంబాబు, గంధం బోస్, కుమ్మరి టోనీ, సిరిశెట్టి రాఘవులు, కంటే కేశవగౌడ్, కట్టూరి కృష్ణ, ప్రగడ నాగు, తదితరులు పాల్గొన్నారు.

వీరిశెట్టిగూడెంలో నిరసన

కామవరపుకోట: సీఎం జగన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ వీరిశెట్టిగూడెం గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు గుర్రాల రవి కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్‌కు వస్తోన్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన చైతన్య, పార్టీ సీనియర్ నాయకులు భారతల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి టీడీపీ మూకల పనే

వేలేరుపాడు: సీఎం జగన్‌పై దాడి టీడీపీ మూకల పనేనని జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీపీ వల్లా లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీలు మేడవరపు నాగశ్రీ, కేసగాని వెంకటేశ్వరమ్మ ఆరోపించారు. దాడిని సర్పంచ్‌లు నాగంపల్లి స్వర్ణలత, లక్ష్మణ్, కట్టి ఉదయ్‌కిరణ్ తీవ్రంగా ఖండించారు.

జగన్‌కు అండగా ఉంటామని ప్రతిజ్ఞ

జంగారెడ్డిగూడెం: సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకొంటామని, ఎవరు ఎన్ని కుట్రలు చేసిన సీఎం జగన్ వెంటే తాము ఉంటామని జంగారెడ్డిగూడెంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు, నాయకులు వీరాంజనేయులు, మండవల్లి విజయసారథి, మేడవరపు విద్యాసాగర్, బత్తిన చిన్న, చిటికెల అచ్యుత రామయ్య, నేకూరి కిషోర్, ఎల్.వెంకటేశ్వరరావు, డి.ధనలక్ష్మి, షేక్ అక్బర్, కంచర్ల విష్ణు, కంచర్ల రవి, భావన రుషి తదితరులు పాల్గొన్నారు.

దాడికి ఖండన

జంగారెడ్డిగూడెం: ప్రజల హృదయాలను గెలుచుకున్న సీఎం జగన్‌పై దాడి అమానుష చర్య అని ఆంధ్రప్రదేశ్ షేక్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్ అన్నారు. దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

లక్కవరంలో నిరసన

జంగారెడ్డిగూడెం రూరల్: సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ లక్కవరంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు కళ్లకు నల్ల రిబ్బన్‌లు కట్టుకుని శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. పార్టీ మహిళా నాయకురాలు పొన్నాల అనిత మాట్లాడుతూ జగన్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ గెల్లా వెంకట రమణ, సొసైటీ అధ్యక్షుడు దల్లి నాగేశ్వరరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మ గురునాథం పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో

సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ తాడువాయి పంచాయతీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో వైస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు బద్దే ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వీరబ్రహ్మం, పేరుమళ్ల నరసింహారావు, ఎస్‌కే నజీర్, పుట్టి కృష్ణ, వరక వెంకటేశ్వర్లు, కృపావరం, గంధం విజయ్, వలపర్ల శ్రీనివాస్, కొండా వీరేంద్ర, గంధం బాబు, మహేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

చింతలపూడిలో నిరసన

చింతలపూడి: సీఎం జగన్‌పై దాడికి నిరసనగా స్థానిక ఏఎంసీ సమీపంలో నల్ల రిబ్బన్లు పెట్టుకుని వైఎస్సార్ సీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. దాడికి పాల్పడిన దోషులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, నాయకులు కె.దినేష్‌రెడ్డి, కొప్పుల నాగేశ్వరరావు, ఎం రాంబాబు, బి.చెంచమరాజు, గంధం చంటి, వెంపా కృష్ణ, ఎస్ దుర్గారావు, జి.రాజేష్‌నాయుడు, ఎం దిలీప్,రామరాజు నాయక్, ఎస్ రమేష్‌రెడ్డి, బోడా శ్రీను, బండారు గోపి, దాసు, గోల్కొండ సురేష్, ఎం సందీప్, ఎం ధర్మతేజ, పచ్చిగోళ్ల శేఖర్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమాపురం సెంటర్‌లో రాస్తారోకో

సీఎం జగన్‌పై దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఫాతిమాపురం సెంటర్‌లో ఏలూరు, చింతలపూడి ప్రధాన రహదారిపై వైఎస్సార్ సీపీ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్, సర్పంచ్ టి.భూపతి, ఉప సర్పంచ్ ఎస్ రమేష్‌రెడ్డి, రైతు నాయకులు రఘునాద్‌రెడ్డి పాల్గొన్నారు.



బుట్టాయగూడెం : జీలుగుమిల్లిలో మాట్లాడుతున్న నేతలు



జంగారెడ్డిగూడెం : ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు



జంగారెడ్డిగూడెం రూరల్: లక్కవరంలో నిరసన



చింతలపూడి : రాస్తా రోకో చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం



ద్వారకాతిరుమల : తిమ్మాపురంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తను పరామర్శిస్తున్న మంత్రి వనిత



బుట్టాయగూడెం : రామ్మోహన్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

ద్వారకాతిరుమల: పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని తిమ్మాపురంలో శనివారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారం అనంతరం ఆమె కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త చిలకా గంగరాజు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు(జీవీ), రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, గ్రామ సర్పంచ్ ఎర్రగొల్ల రజని తదితరులున్నారు.

ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం పి.రాజవరం గ్రామానికి చెందిన బోదా శ్రీనివాసరెడ్డి సోదరుడు బోదా రామ్మోహన్‌రెడ్డిపై ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. రామ్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే బాలరాజు ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు బోదా శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కుక్కునూరు : ఫరూక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి

ఆరోగ్య శ్రీ ఆదుకుంది

కుక్కునూరు: క్యాన్సర్ చికిత్సకు ఆరోగ్యశ్రీ పథకం తమకు ఎంతగానో ఉపయోగపడిందని కుక్కునూరు మండలం మిట్టగూడెంకు చెందిన పవర్‌లిఫ్టర్ అబ్దుల్ ఫరూక్ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మికి వివరించారు. క్యాన్సర్ నుంచి కోలుకున్న ఫరూక్‌ని రాజ్యలక్ష్మి ఆదివారం పరామర్శించారు. ఫరూక్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

'నిర్వాసితులకు న్యాయం చేస్తాం'



బంజరగూడెంలో వలలో చేపలను తీస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి

కుక్కునూరు: పోలవరం నిర్వాసితుల సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని, సమస్యలు పరిష్కరించి వారికి పూర్తి న్యాయం చేస్తానని వైఎస్సార్ సీపీ పోలవరం అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి హామీ ఇచ్చారు. ఆదివారం ఆమె కుక్కునూరు మండలం తొండిపాక, మిట్టగూడెం, బంజరగూడెం, కొత్తూరు పుల్లప్పగూడెం, ఉప్పేరు, రెడ్డిగూడెం, ఎల్లప్పగూడెం, అంబోతులగూడెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో రాజ్యలక్ష్మికి ప్రజలు నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. ఉప్పేరులో వందల వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. తమ గ్రామాలను 41.15 కాంటూర్ పరిధిలో చేర్చాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ప్యాకేజీ వర్తింపజేయాలని నిర్వాసితులు కోరారు. వీటిపై రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నిర్వాసితులకు ఈ దుస్థితి కలగడానికి చంద్రబాబే కారణమన్నారు. పోలవరం నిర్మాణ బాధ్యతలు కేంద్రం చేయాల్సుండగా తన స్వార్థ ప్రయోజనాల కోసం చంద్రబాబు ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతలు తీసుకోని పోలవరాన్ని అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. నిర్వాసితుల కష్టాలన్నీ జగనన్నకు తెలుసని, వారికి జగనన్న పూర్తి న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునిల్‌కుమార్‌కు, తనకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరావు, వైస్ ఎంపీపీలు తాండ్ర రాజేష్, గాడిద రామచంద్రం, ఏఎంసీ డైరెక్టర్ గంగుల రమణారెడ్డి, ఎంపీటీసీ కుండా సూరి, సర్పంచ్‌లు నరేష్, గడ్డం రాజేశ్వరి, మడివి స్వర్ణకుమారి, ఉపసర్పంచ్‌లు ఎల్లంకి లక్ష్మణ్‌రావు, సంతోష్ రెడ్డి, రేఖం విజయబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, రావు వినోద్, పరవా రామిరెడ్డి, రాయి రవి, ఆవుల బాలకృష్ణారెడ్డి, సర్వా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

జంగారెడ్డిగూడెం: అగ్నిమాపక వారోత్సవాలు జంగారెడ్డిగూడెంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక శాఖ అధికారి జి.అబ్రహం ఆధ్వర్యంలో వారోత్సవాల కరపత్రాలను పట్టణ ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. బొంబాయిలో డకియాడ్ పోర్టులోని ఓటలో ఫైర్ సర్వీసు సిబ్బంది 47 మంది అమరులైన ఘటనను మననం చేసుకుంటూ మృతిచెందిన ఫైర్ సిబ్బందికి సంతాపం వ్యక్తం చేశారు.

రామ భక్తులకు మజ్జిగ పంపిణీ

కుక్కునూరు: భద్రాచలం రామాలయానికి పాదయాత్రగా వెళ్తున్న రామభక్తులకు స్థానిక వ్యాపారులు ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. విశ్వహిందుపరిషత్ సభ్యుడు బొల్లు ప్రసాద్ తెలిపారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా జగన్ పాలన



బుట్టాయగూడెం : ముప్పినవారిగూడెంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే బాలరాజు



బుట్టాయగూడెం : కేఆర్‌పురం ఐటీడీఏలో అంబేడ్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న పీఓ సూర్యతేజ



కామవరపుకోట : సాగిపాడులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు

బుట్టాయగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా బుట్టాయగూడెం మండలం ముప్పినవారిగూడెం ఎస్సీ కాలనీల వద్ద ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కుక్కల వరలక్ష్మి, సర్పంచ్ తెల్లం వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం నాయకులు తాళ్లూరి ప్రసాద్, నాయకులు నిట్టా చిట్టిబాబు, కుక్కల లక్ష్మణరావు పాల్గొన్నారు. కేఆర్‌పురం ఐటీడీఏలో పీఓ ఎం సూర్యతేజ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టి.నర్సాపురం, వేలేరుపాడు మండలాలకు చెందిన తహసీల్దార్‌లు పాల్గొన్నారు. కేఆర్‌పురంలో నిర్వహించిన వేడుకలో ఆదివాసీ జేఏసీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, కొవ్వాసి శ్రీనివాసరావు పాల్గొన్నారు. దొరమామిడి, రాజీవ్ నగర్ కాలనీ, అంబేడ్కర్ నగర్ ప్రాంతాల్లో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవిచంద్ర అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జంగారెడ్డిగూడెం రూరల్: అంబేడ్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించాలని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి సూచించారు. శ్రీనివాసపురంలో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు బాబ్జి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొయ్యలగూడెం: పరింపూడిలోని అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ సేవా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అచ్యుతాపురంలో అన్నదానం చేశారు.

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమలలో జై భీమ్ సేవాసంఘం ఆధ్వర్యంలో సంఘ గౌరవాధ్యక్షులు ఏసు, అధ్యక్షులు పెనుమాల శ్రీను తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. పంచాయతీ పార్కులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

కామవరపుకోట: మండలంలోని కేఎస్ రామవరం, సాగిపాడు, కొమ్ముగూడెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టి.నరసాపురం: బొర్రంపాలెంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి సామాజికవేత్త, వైఎస్సార్ సీపీ నాయకులు పెండ్యాల అభిషేక్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు.

చింతలపూడి : ఏఎంసీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, ఎంపీపీ బి రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోయగూడెంలో దళిత నేతలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

కుక్కునూరు: వివిధ పార్టీల, సంఘాల నాయకులు స్థానిక లైబ్రరీలో, కివ్వాక గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అంబేడ్కర్ ఫెల్లోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత బొక్కే వెంకటేశ్వరావు, రాయి రవిలు మాట్లాడారు. కుచ్చర్లపాటి నరసింహరాజు, రావు వినోద్, ములిశెట్టి నాగేశ్వరావు, రాయి సత్యనారాయణ, బడుగుల రవి,వరక వెంకటేష్, మాచర్ల సాయి, మల్లేల చంటినాయుడు పాల్గొన్నారు.